# బీఆర్ఎస్ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం

**• ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ • చింతపల్లి, చందంపేట మండలాల్లో వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిక**

మాల్, అక్టోబర్ 1: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారనిబీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. చింతపల్లి మండలం చాకలిశేరిపల్లిలో మంగళవారం వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి, నాయకులు బోలగోని మల్లయ్య గౌడ్, కేశగోని లక్ష్మయ్య గౌడ్, బాదేపల్లి పులిరాజుగౌడ్, కట్కూరి నారాయణగౌడ్ పాల్గొన్నారు.



మాల్ : పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

### చందంపేటలో..

చందంపేట : మండలంలోని పాత తెల్దేవర్‌పల్లి గ్రామానికి చెందిన 50 మంది దళితులు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్‌తోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని పేర్కొన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో తెలంగాణ దళిత బంధు పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, ఉపాధ్యక్షుడు యాసాని రాజవర్ధన్‌రెడ్డి, గణేశ్ పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

# సంక్షేమ పథకాల అమలులో మనమే నంబర్ వన్

**• ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు**
**• మిర్యాలగూడ మండలం గుర్రప్పగూడేనికి చెందిన 50 మంది కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక**

మిర్యాలగూడ, అక్టోబర్ 1: రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉన్నదని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని గుర్రప్పగూడెం గ్రామం నుంచి 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాడ్గులపల్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్అలీల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆలోచించేది దేశంలో సీఎం కేసీఆర్ ఒక్కరేనని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి వ్యక్తికి ఏదో విధంగా అందుతున్నాయన్నారు. అభివృద్ధి కార్యక్రమాల కోసం ఇప్పటివరకు గుర్రప్పగూడెం గ్రామానికి రూ.19.18 కోట్లను మంజూరు చేసినట్లు చెప్పారు. పార్టీ కోసం కష్టపడే వారికి బీఆర్ఎస్ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. పార్టీలో చేరిన వారిలో పల్నాటి వెంకట్‌రెడ్డి, గుర్రం శేఖర్‌రెడ్డి, దేనిరెడ్డి సైదిరెడ్డి, గుడిపల్లి సైదిరెడ్డి, నర్సిరెడ్డి, ఉగ్గిది గంగయ్య, నాగరాజు, రామలింగయ్య, నాగయ్య, అంజయ్య, వెంకన్న, మహేశ్, వంశీ, కిశోర్, విజయ్‌కుమార్, సతీష్, వినోద్ ఉన్నారు. కార్యక్రమంలో మోహన్‌దాస్, దామోదర్‌రెడ్డి, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాగరాజు, ఎండీ.షోయబ్ పాల్గొన్నారు.

## నేటి నుంచి బీసీ గురుకుల జిల్లా స్థాయి క్రీడలు

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్1 : మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లోని బీసీ గురుకుల పాఠశాలలో ఈ నెల 2 నుంచి 5 వరకు బీసీ గురుకులాల విద్యార్థుల ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కొండకింది నర్సింహారెడ్డి తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ అండర్–14, అండర్–19 విభాగంలో పరుగు పందెంతో పాటు లాంగ్ జంప్, హై జంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టెన్నికాయిట్, చెస్, క్యారం పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## ఆర్థికసాయం

మిర్యాలగూడటౌన్, అక్టోబర్1: పట్టణంలోని సాగర్‌రోడ్డులోని స్నేహ అప్పి ఆటోయూనియన్ సభ్యుడు కత్తుల గిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం యూనియన్ తరపున అతడి కుటుంబానికి రూ. 25వేలను మిర్యాలగూడ ఏఎంసీ డైరక్టర్ పత్తిపాటి నవాబ్, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు షేక్ సలీం, జహంగీర్, ఇస్మాయిల్, ఆకుల శ్రీను, దేవులపల్లి గిరిచారి, గౌస్, కోటయ్య, హుస్సేన్ పాల్గొన్నారు.

## మేరు కులస్తుల మిర్యాలగూడ పట్టణ కార్యవర్గం

మిర్యాలగూడటౌన్,అక్టోబర్1: పట్టణంలోని మేరు కులస్తుల సంఘం కొత్త కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సింగ్ కృష్ణ, ఉపాధ్యక్షుడిగా కొండ ప్రసాద్, కార్యదర్శి ఆదిమూలం వేణు, కోశాధికారిగా పానుగంటి రవి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర మేరుకుల జేఏసీ నాయకుడు మునగాల రాము, పట్టణ గౌరవాధ్యక్షుడు గుంటి శివయ్య, దోమకొండ సుధాకర్, తాళ్ల వసంతం, సింగు విష్ణు, మేడిగ సంతోష్, మునగాల శ్రీను, రాంబాబు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడాల్లోనూ రాణించాలి



నల్లగొండ రూరల్ : క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

**• ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి**
**• నల్లగొండలో జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం**

నల్లగొండ రూరల్, అక్టోబర్ 1 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మేకల అభివన్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ –14,17 బాలబాలికల క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వాసు దేవరావు మాట్లాడుతూ ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖోఖో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే ఎస్‌జీఎఫ్ పాల్గొనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ భిక్షపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, డివిజన్ సెక్రటరీ నర్సింహారావు , రవీందర్, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోటమైసమ్మ ఆలయంలో పూజలు

తిప్పర్తి : పర్చూరు గ్రామంలో దాతలు సహకారం రూ.5 లక్షలతో పునర్నిర్మించిన కోటమైసమ్మ ఆలయాన్ని ఎమ్మెల్యే కంచర్లభూపాల్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూజలు చేశారు. దాతలు పానుగంటి ధర్మసాగర్ రావు, సుజనాదేవిని అభినందించారు. సర్పంచ్ ఎస్కే మోయిజ్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

చివ్వె ంల, అక్టోబర్ 1 : రోడ్డు ప్రమాదం లో యువకుడు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ శివారులో శనివారం అర్ధరాత్రి జరిగింది. ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జగనతండాకు చెందిన ధరావత్ వీర, పద్మ పెద్ద కుమారుడు పవన్(23) ద్విచక్రవాహనంపై సూర్యాపేటలోని చిన్నమ్మ వద్దకు బయల్దేరాడు. ఈక్రమంలో ఎదరుగా వస్తున్న సిమెంట్ లారీని గమనించక పోవడంతో లారీని ఢీకొని పవన్ తీవ్రగాయాల పాలై అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రికి తరలించారు.

# వృద్ధుల సంక్షేమానికి అన్ని చర్యలు : కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్




వృద్ధులను సన్మానిస్తున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

నల్లగొండ, అక్టోబర్ 1 : వృద్ధుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అందుకే త్వరలో నల్లగొండలో ప్రత్యేకంగా డే కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ తెలిపారు. ఆదివారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆదివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేసి మొదటగా వారిని సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధుల కోసం ఏర్పాటు చేసే డే కేర్ సెంటర్‌లో ప్రత్యేకంగా డాక్టర్‌ను ఏర్పాటు చేసి అక్కడ ఫిజియో థెరఫితో పాటు టీవీ సౌకర్యం, ఇండోర్ ఆట వస్తువులు అందుబాటులో ఉంచుతామన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం జిల్లాలో ఇప్పటికే మూడు ఆర్డీఓల స్థాయిలో ప్రత్యేక ట్రిబ్యునల్స్ ఉన్నాయని త్వరలో చండూర్‌లో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. వృద్ధులకు ప్రధానంగా భూ సంబందిత సమస్యలే వస్తున్నాయని వాటిని పరిష్కరించే విదంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో 80 ఏండ్లు దాటిన వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయించి అవకాశం కల్పిస్తామన్నారు. సమావేశంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి, వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సముద్రాల మల్లికార్జున్, ప్రతినిధులు సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్, అధికారులు నాగిరెడ్డి, శ్రీహరి పాల్గొన్నారు.

**ఎంజీయూలో..**
రామగిరి: నల్లగొండలోని ఎంజీయూలో ఆర్ట్స్ కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ట్స్ బ్లాక్ సమావేశ మందిరంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. వృద్ధులకు అందించాల్సిన సేవలను వివరించారు.

## అంతటా స్వచ్ఛతా హీ సేవ



పానగల్ ఛాయాసోమేశ్వర ఆలయంలో శుభ్రం చేస్తున్న భారత ఆహార సంస్థ అధికారులు




తిప్పర్తి: స్వచ్ఛత హీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ విజయలక్ష్మి అధికారులు



నార్కట్‌పల్లి: చెర్వుగట్టులో ఆలయ పరిసరాలను శుభ్రం చేస్తున్న ప్రజాప్రతినిధులు, కామినేని విద్యార్థులు

స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో పరిశుభ్రతపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పరిసరాలను శుభ్రం చేశారు. ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

–నమస్తే తెలంగాణ నెట్‌వర్క్